

చట్టాలపై అవగాహన అవసరం : జడ్జి

కడప : ప్రతి ఒక్కరికీ ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కడప నాగరాజుపేట సిఎస్ఐ స్కూల్ సమావేశ హాలులో శాశ్వత లోక్ అదాలత్ ఆధ్వర్యంలో ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై డిఇఒ, డిప్యూటీ డిఇఒలు, అధికారులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే పూర్తి చేయాలన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని పేర్కొన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందుతుందని చెప్పారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టానికి లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఎస్మా ప్రతులను దహనం చేస్తున్న అంగన్వాడీలు

దీక్ష శిబిరం వద్ద నిద్రిస్తున్న అంగన్వాడీలు

ఎస్మాకు భయపడేదేలే..

- 24 గంటల రిలే నిరాహార దీక్షల్లో అంగన్వాడీలు
- ఎస్మా జిఒ ప్రతులు దహనం
- 26వ రోజూ కొనసాగిన సమ్మె
- పార్టీలు, ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ వైఎస్ఆర్ జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 26వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తూనే కలెక్టరేట్ ఎదుట 24 గంటల రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఎస్మా ప్రయోగ జిఒ ప్రతులను దహనం చేశారు. ఒంటికాలిపై నిలబడి తమ నిరసనను తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.



చాపాడు : ఒంటికాలిపై నిల్చుని నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

కడప అర్బన్ : అంగన్వాడీలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వమూ కొనసాగిన చరిత్ర లేదని, ప్రభుత్వ మొండి వైఖరి వీడాలని సిఐటియు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నాగ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సమ్మె 26వ రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ ఎదుట 24 గంటల నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలను నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతూనే మరోవైపు అన్ని సమస్యలు పరిష్కరించామని, సమ్మె చేస్తున్నారని అంగన్వాడీలపై తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు. హామీలు అమలు చేయకుండా ఎస్మా ప్రయోగిస్తామని భయాందోళనకు గురి చేయడం సబబు కాదన్నారు. ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా వెనుకడుగు వేసేది లేదని ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుని హామీలను సాధించుకుంటామని పేర్కొన్నారు. ఎస్మా ప్రయోగించకుండా తీసుకుని వచ్చిన జీవో నంబర్ 2 ప్రతులను దహనం చేశారు. దీక్షలో అంగన్వాడీలు వారి పిల్లలు కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మీదేవి, అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి అంజలీదేవి, వసుంధర, దీప, నీల, రమా, పోలమ్మ, వరలక్ష్మి, సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఏ ఐ టి యు సి నగర నాయకులు మద్దిలేటి పాల్గొన్నారు. **బద్వేలు :** స్థానిక బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎంపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో 26వ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ప్రభుత్వ వైఖరికి నిరసనగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు, యూనియన్ గౌరవాధ్యక్షులు సుభాషిని, నాయకురాలు జయప్రద, అరుణమ్మ, రాధమ్మ, సత్యవతి, విజయమ్మ, కళావతి, ఉమాదేవి, మహాలక్ష్మి, తులసమ్మ, కృష్ణవేణి, ప్రవీణ పాల్గొన్నారు. **వేంపల్లె :** రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి అంగన్వాడీలకు, మున్సిపల్ కార్మికులకు, ఉద్యోగులకు చేసిన హామీలను అధికారులు వచ్చిన అనంతరం విస్మరించడం సరి కాదని అంగన్వాడీ సంఘాల నాయకులు అన్నారు. అంగన్వాడీ మహిళలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె శనివారం నాటికి 26 వ రోజుకు చేరుకుంది. దీంతో అంగన్వాడీ మహిళలు తమ సమస్యలు పరిష్కరించాలని నిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో చక్రాయపేట, వేముల, వేంపల్లె మండలాల్లోని అంగన్వాడీలు పాల్గొన్నారు. **మైదుకూరు:** మైదుకూరు పట్టణంలో అంగన్వాడీలు నిరవధిక నిరాహార దీక్షలను ప్రారంభించారు. అంగన్వాడీ కార్యకర్తలు ప్రాజెక్ట్ నాయకురాలు భారతి, చెన్నమ్మ పూలదండలు వేసి దీక్షలను ప్రారంభించారు. జి.లక్ష్మి, లక్ష్మి చెన్నకృష్ణమ్మ, చెన్నకేశవమ్మ, రామతులసి, మాబున్నీ, ఈశ్వరమ్మ, ధనలక్ష్మి, దేవమ్మ, రజియాలు మొదటి రోజు దీక్షల్లో కూర్చున్నారు. **ముద్దనూరు :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారం 26 వరోజుకు చేరుకుంది. జగన్ ఎన్నికల్లో అంగన్ వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదన్నారు. **చాపాడు :** 26రోజులుగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలు శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల మండల నాయకురాలు సుజాత మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు 26వ రోజున సమ్మె నిర్వహించారు. ఎమ్మెల్సీ డి.సి. గోవింద్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పింఛన్ పంపిణీ కార్యక్రమానికి రావడంతో అంగన్వాడీలు సమ్మె నిర్వహిస్తున్న 'టెంట్ వద్దకు రావాలి' అంటూ నినాదాలు చేయడంతో ఆయన వచ్చి అంగన్వాడీ సమస్యలను ఆలకించారు. అనంతరం అంగన్వాడీలు ఎమ్మెల్సీకి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్, సిఐటియు మండల నాయకులు చిన్నయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మేరీ, వినోద, పోరుమామిళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరిమ్మ, జ్యోతిమ్మ, రేణుక, విజయ, లక్ష్మీదేవి, రమాదేవి అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ప్రభుత్వ నియంతృత్వ పోకడకు పరాకాష్ట

అంగన్వాడీలపై జగన్ ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం దుర్మార్గం. ఇది ప్రభుత్వ నియంతృత్వ పోకడకు పరాకాష్ట. రాబోవు ఎన్నికల్లో అంగన్వాడీల కన్నీటి వరదల్లో వైసిపి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం. 26 రోజులుగా గాంధేయ పద్ధతిలో నిరసన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయంఞ గోరు చుట్టు మీద రోకటి పోటులా అంగన్వాడిల మీద ఎస్మా చట్టం ప్రయోగించడం దుర్మార్గం. చర్చల ద్వారా అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి.

- తులసిరెడ్డి, పిసిసి మీడియా చైర్మన్

ఎస్మా ప్రయోగం దుర్మార్గం

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ వర్కర్లు తమ సమస్యలు పరిష్కారం కోసం 26 రోజులుగా పోరాటాలు కొనసాగిస్తుంటే వారి మీద ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గ చర్య. కొనేళ్ల కిందట తమిళనాడు ప్రభుత్వం సమ్మె చేస్తున్న ఉద్యోగుల పట్ల ఈ చట్టాన్ని ప్రయోగించి ఘోరంగా ఆభాసుపాలైంది. ఆ ఘటన ముఖ్యమంత్రి గుర్తుకు తెచ్చుకోవాలి. సమ్మె అనేది కార్మిక వర్గ జన్మ హక్కని దాన్ని నిరాకరించే హక్కు పాలకులకు లేదు. తక్షణమే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ ఇచ్చిన జీవో నంబర్ రెండును రద్దు చేయాలి.

- రామమోహన్, సిపిఎం కడప నగర కార్యదర్శి.

ఎస్మాకు భయపడేదిలేదు

అంగన్వాడీలకు దక్కాల్సిన కనీస అవసరాల కోసం 26 రోజులుగా సమ్మె చేస్తుంటే వారి సమస్యను పరిష్కరించాల్సింది పోయి, అధికార బలంతో అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ఉపయోగిస్తారా?. ఎస్మా ప్రయోగించిన తీరుచూస్తుంటే ఉద్యమానికి ప్రభుత్వం ఎంతగా భయపడుతుందో అర్థమవుతుంది. గతంలో ఉద్యోగుల, కార్మికుల పోరాటాలపై ఎస్మాను ప్రయోగించిన ముఖ్యమంత్రులందరూ అధికారాన్ని కోల్పోయారు. జగన్ కూడా ఆ జాబితాలో చేరేందుకు సిద్ధపడాలి. రాష్ట్రంలో అగ్నిగోళంలా మండుతున్న అంగన్వాడి, మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

-కామనురు శ్రీనివాసులురెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు.

జిఒను రద్దు చేయాలి

అంగన్వాడీ వర్కర్లపై జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్మా జిఒ నంబర్ 2ను వెంటనే రద్దు చేయాలి. ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమైన చర్య. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోవడంతో సమ్మెబాట పట్టారు. తప్పు తెలుసుకుని కార్మికుల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వం వారిపై యస్మా ప్రయోగించి ఇంత దుర్మార్గానికి ఒడిగట్టడం సబబు కాదన్నారు.

-చెప్పలి పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు.

ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు 26 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోగా ఎస్మా ప్రయోగించడం చేతకాని తనానికి నిదర్శనం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు ఉద్యోగ భద్రతతో పాటు జీతాలు పెంచి, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. అంగన్వాడీల సమ్మెకు ఎస్‌టిఎఫ్ పూర్తి మద్దతు ఇస్తుంది.

- సుబ్బరాజు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.



పోరుమామిళ : ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడీలు



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

కాళీమాత వేషధారణలో చిన్నారి

ఉత్సాహంగా.. బాలోత్సవం



విమానం ఆకారంలో నిల్చున్న విద్యార్థి



బాలోత్సవం ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి

- మితిమీరిన టెక్నాలజీ అనర్థదాయకం
- పిల్లల్లో నైతిక విలువల్ని ప్రోత్సహించాలి
- కడప బాలోత్సవం ముగింపు సభలో పలువురు వక్తలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మితిమీరిన టెక్నాలజీ వినియోగం ద్వారా పిల్లల్లో మానసిక ఎదుగుదల లోపిస్తోందని, తద్వారా సరైన నిద్ర, పౌష్టికాహారం లోపి ంచడం కారణంగా శారీరక దృఢత్వాల్ని కోల్పోతున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని మరియాపురం సెయింట్‌జోసెఫ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో డాక్టర్ సి.ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన వేమన ప్రాంగణంలో నిర్వహించిన కడప బాలోత్సవ సంబరాలు ముగిశాయి. ఈ సందర్భంగా టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం టెక్నాలజీమయంగా మా రిందన్నారు. ఐదేళ్లలోపు పిల్లలను సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచాలని తెలిపారు. అల్లరి చేస్తున్నారనే నెపంతో తల్లిదండ్రులు సెల్‌పోన్స్ చేతికి అందించడం అనర్థాలకు దారితీస్తున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయన్నారు. క్రీడల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులకు మిలిటరీ, నేవీ, బ్యాంకుల ఉద్యోగాలు లభించిన సంగతిని గమనంలో ఉంచుకోవాలన్నారు. నిర్వాహక కమిటీ సభ్యులు డాక్టర్ సి.ఓబుల్‌రెడ్డి, లక్ష్మీరాజ మాట్లాడుతూ తల్లిదండ్రులు మార్కుల మాయాజాలంలో పడరాదని హెచ్చరించారు. బాలోత్స వాలను 42 ఈవెంట్లను మూడు వేదికల్లో నిర్వహించామని తెలిపారు. బాలోత్సవాలకు హాజరైన పిల్లలను వేషధారణల్ని గమనిస్తే మినీ భారత దేశాన్ని చూసినట్లు ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీరసుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ బాలోత్సవాల్లో భిన్నత్వంలో ఏకత్వం కనిపిస్తో ందన్నారు. సెయింట్ జోసెఫ్ కళాశాల కరెస్పాండెంట్ సుధాకర్, విద్యావేత్త బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులు పిల్లలకు నైతిక విలువల్ని నేర్పించాలన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువల కారణంగా పిల్లలు ఉన్నతస్థానాలకు ఎదుగుతారని చెప్పారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు రాజా వెంగల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం యుద్ధాల కారణంగా బాలల భవిష్యత్ అంధ కారమయంగా మారుతోందన్నారు. వైవీయూ ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కడ చూసినా డాక్టర్స్, ఇంజినీరింగ్ కోర్సుల జపం చేస్తుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఎస్‌ఎస్‌ఎ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ ఎ.ప్రభాకర్‌రెడ్డి బాలోత్సవాల్లోని మూడు వేదికల దగ్గర ఏర్పాటు చేసిన కృత్యాలను పరిశీలించారు. కెఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 15 మంది వాలంటీర్లకు సన్మానించి, జ్ఞాపి కను అందజేశారు. బాలోత్సవ కమిటీ ట్రెజరర్ సునీత 42 ఈవెంట్లలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్న జూనియర్, సీనియర్స్ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యా ర్థులకు బహుమతులు ప్రకటించారు. వేంపల్లి చైతన్య స్కూల్‌కు చెందిన పల్లవి, శ్యామల స్కూల్‌కు చెందిన సంతోష్, బాలవికాస్ స్కూల్‌కు చెందిన హేమ సాయిశ్రీ, విద్యామందిర్ తదితర పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు యోగివేమన యూనివర్శిటీ ప్రిన్సిపల్, ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ వీరసుదర్శన్‌రెడ్డి, భారతీ సిమెంట్ ప్రతినిధి భాస్కర్‌రెడ్డి, బీరం సుబ్బారెడ్డి తదితర ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. బాలోత్సవాల ముగింపు కార్యక్రమంలో పరిశ్ర మలశాఖ రిటైర్డు ఆఫీసర్ గోపాల్, రిటైర్డు డిప్యూటీ జిల్లా విద్యాశాఖా ధికారి నాగముని రెడ్డి, భారతీ సిమెంట్ ప్రతినిధి భాస్కర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, బాలయల్లారెడ్డి, సత్తార్‌ఫైజీ, డాక్టర్ సురేష్‌రెడ్డి, ఉపా ధ్యాయులు వనజారెడ్డి, మహేష్, విజయకుమార్, శివరాం వేలాది మంది పిల్లలు పాల్గొన్నారు.



విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న అధికారులు



ప్రతిభ చూపిన విద్యార్థికి బహుమతి అందజేస్తున్న అతిథి

మున్సిపల్ కార్మికుల ముట్టడి

అడ్డుకున్న పోలీసులు - 12వ రోజుకు చేరుకున్న సమ్మె



కార్పొరేషన్ ముట్టడిలో కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి- కడప అర్బన్

మున్సిపల్ కార్మికులకు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నగరంలో మున్సిపల్ కార్మికులు కార్పొరేషన్‌ను ముట్టడించారు. కార్యాలయంలో పలికి వెళ్లేందుకు ప్రయత్నించిన నాయకులు, కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట చోటు చేసుకుంది. ఈ సందర్భంగా సుంకర కిరణ్ మాట్లాడుతూ సమ్మె మొదలై 12 రోజులవవుతున్నా ప్రభుత్వనికి కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ఇంతవరకు ఈ ఉద్యమం శాంతియుతంగా చేశామని, అధికారుల చర్యలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని తెలిపారు. తామూ అదే రీతిన జవాబు చెబుతామని హెచ్చరించారు. నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుపాటి శ్రీరామ్ మాట్లాడుతూ డిమాండ్ పరిష్కరించే వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంచిపాటి తిరుపాల్, గోపి, కిరణ్, శ్రీధర్ బాబు, నాగరాజు, ఇత్తడి ప్రకాష్, ఆదాము, వై.రమేష్ సి. కొండయ్య, దస్తగిరమ్మ, కొండమ్మ, ధరణి వాటర్ సెక్షన్ కార్మికులు, ఎలక్ట్రిసిటీ, ఇంజినీరింగ్ కార్మికులు పాల్గొన్నారు. **బద్వేలు :** మున్సిపల్ కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 12వ రోజులో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బిసి సంఘం నాయకులు గురుమూర్తి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి మంత్రుల కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా మున్సిపల్ కార్మికుల సమ్మెపై ప్రత్యక్ష జోక్యం చేసుకోవాలని, లేనియెడల ఆందోళనలు ఉధృతం అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు షేక్ ఆదిల్, సిఐటియు పట్టణ నాయకులు రాజగోపాల్, యూనియన్ పట్టణ అధ్యక్షుడు శాంప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు హరి, ఉపాధ్యక్షులు దేవమ్మ, శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, కోశాధికారి శివకుమార్, కార్యదర్శులు సత్యరాజు,పాలయ్య, ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, రామయ్య, కిరణ్, పెంచల వరప్రసాద్ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** తమ సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికుల చేస్తున్న దీర్ఘకాలిక సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత అని మున్సిపల్ కార్మిక సంఘ (సిఐటియుఅనుబంధం) గౌరవాధ్యక్షులు సత్యనారాయణ కార్యదర్శి సాల్మన్ తెలిపారు. సమ్మె శనివారానికి 12వ రోజుకు చేరుకున్న సందర్భంగా మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మౌనం వీడి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.

సెక్టార్ పోలీస్ ఆఫీసర్లకు శిక్షణ : ఎస్‌పి

కడప అర్బన్ : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎంపిక చేసిన సిబ్బందికి సెక్టార్ పోలీస్ ఆఫీసర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. శనివారం ఉమేషచంద్ర స్మారక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత ఎన్నికల్లో నమోదై ట్రయల్ నడుస్తున్న కేసుల స్థితిగతులు, జిల్లాలో గుర్తించిన అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ వివరాలు, లైసెన్సుడ్ తుపాకులు, ఎన్‌బిడబ్ల్యూఎస్, గ్రామాలకు సంబంధించిన సమాచారం, చెక్ పోస్ట్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు, ఇతర అంశాలను సమీక్షించి పలు సూచనలు చేశారు. రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికా బద్ధంగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో సమాచార వ్యవస్థను మెరుగుపర్చుకుని సమస్యలు సృష్టించే వ్యక్తులను ముందస్తుగా గుర్తించి వారిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

సిఆర్‌సి టిడిపిలోకి రావడం అభినందనీయం

కడప అర్బన్ : సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఆర్థిక విశ్లేషణలో పేరుగాంచిన ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య టిడిపి లోకి రావడం అభినందనీయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి.హరి ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన బలిజ సంఘం నాయకులు గోపిశెట్టి నాగరాజుతో కలిసి రామచంద్రయ్యను ఆయన నివాసంలో సన్మానించారు. ఆయన సొంత గూటికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు, బలిజలకు టిడిపి ప్రభుత్వం అమలు చేసిన ఐదు శాతం రిజర్వేషన్లు జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ విషయమై స్పందించి బలిజల రిజర్వేషన్ సాధించేందుకు కృషి చేయాలని సిఆర్‌సికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో రామచంద్రయ్య రాకతో టిడిపి మరింత బలోపేతం కానున్నదని తెలిపారు. కార్యక్రమంలో బలిజ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

40 మంది పార్టీ వీడే పరిస్థితి

కడప అర్బన్ : జగన్ వ్యవహార శైలితో ఆ పార్టీ ఎమ్మెల్యేలు 40 నుంచి 50 మంది పార్టీ వీడే పరిస్థితి ఉందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. శనివారం ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తే, వైసిపి నేతలు లిక్కర్, మైనింగ్, భూమాఫియాలలో కూరు కుపోయారని తెలిపారు. ప్రజల ఆస్తులకు, మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు.

నేటి నుంచి సి.కె.అండర్-23 మ్యాచ్‌లు ప్రారంభం

కడప : ఈనెల 7 నుండి 10వ తేదీ వరకు కడపలోని వైయస్ రాజారెడ్డి ఏసిఏ స్టేడియంలో సి కె నాయుడు ట్రోఫీ రాష్ట్ర మ్యాచ్‌లలో భాగంగా ఆంధ్ర-గోవా జట్ల మధ్య అండర్-23 మెన్ మల్టీ డే స్టేట్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభం కానుంది. మ్యాచ్‌కు సంబంధించి క్యూరేటర్ బాల రాజు మైదానాన్ని ఆటకు అణువుగా సిద్ధం చేశారు. మ్యాచ్ ఆడేందుకు శనివారం ఉదయానికే ఇరుజట్ల క్రీడాకారులు కడపకు చేరు కున్నారు. వారికి అన్ని ఏర్పాట్లను జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్ రెడ్డి, కార్యదర్శి ఏ. రెడ్డి ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు సిద్ధం చేశారు.ఈనెల 28నుంచి 31 వరకు ఆంధ్ర -చత్తీష్‌ఘడ్, ఫిబ్రవరి 18 నుంచి ఆంధ్ర- రైల్వేస్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి.

పారితోషికం తక్షణం చెల్లించాలి : యుటిఎఫ్

కడప అర్బన్ : గత ఏడాది ఏప్రిల్లో నిర్వహించిన 10వ తరగతి మూల్యాంకన విధుల పారితోషికాన్ని తక్షణమే ఉపాధ్యాయులకు చెల్లించాలని లేనిపక్షంలో 2024లో జరిగే పరీక్షల మూల్యాంకన విధులను బహిష్కరిస్తామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు హెచ్చరించారు. శనివారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిఇఒ వై. రాఘవరెడ్డిని కలిసి తక్షణం మూల్యాంకన విధుల పారితోషికాన్ని పూర్తిస్థాయిలో చెల్లించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం 10వ తరగతి మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో పారితోషికాన్ని చెల్లించకుండా అర కొర చెల్లింపులు చేశారన్నారు. జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు వ్యయ ప్రయాసలకోర్చి మూల్యాంకన కేంద్రంలో విధులు నిర్వహిస్తే, టిఎ , డిఎలు కూడా చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు.

పులివెందుల మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

జాతీయ స్థాయిలో లక్షల్లోపు జనాభా ఉన్న మున్సిపాలిటీ స్థాయిలో పులివెందుల మున్సిపాలిటీకి వరుసగా రెండవ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డ్ వచ్చిందని మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన సదస్సులో పులివెందులను ఎంపిక చేశారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల ప్రజలకు మౌలిక సదుపాయాలు, విశాలమైన రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యం, ఆట స్థలాలు, పార్కులు పరిశుభ్రత అంశాలల్లో అవార్డు రావడం గర్వకారణమని చెప్పారు. ఇలాంటి ఎన్నో వినూత్నమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి , ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కృషి మరువలేనిది పేర్కొన్నారు. కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రంగా ఉంచడంలో తోడ్పడిన పులివెందుల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డ్ రావడానికి కృషి చేసిన పారిశుధ్య సిబ్బంది కి, ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్‌లో పులివెందులకి జాతీయ స్థాయిలో మరెన్నో అవార్డ్‌లు వస్తాయని, పులివెందుల నగరాన్ని ప్రపంచ స్థాయి లోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని తెలియచేశారు.



వృద్ధురాలికి పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

అర్హులందరికీ పింఛన్లు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేస్తున్నామని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండలం చియ్యపాడు గ్రామంలో శనివారం పెన్షన్ల పెంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ. 3వేలు పెన్షన్లు పెంచి ఇస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలుపరచడం ముఖ్యమంత్రి జగన్ కే సాధ్యపడిందని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు తిరుపాల్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ సలహాదారులు ఓబుల కొండారెడ్డి, ఎంపిపి టి లక్ష్మమయ్య , వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, కాత్యాయని కన్‌స్ట్రక్షన్ ఎమ్‌డి పివి రమణారెడ్డి , సర్పంచ్ శివప్రసాద్ ,ఉపసర్పంచ్ ఓబులేసు, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఎఒ మ్యాగీ, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణ వేణి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** శనివారం ఉదయం ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో నూతన పెన్షన్లు కార్యాక్రమాన్ని మండల ఉపాధ్యక్షుడు సి బాషా, స్పెషల్ ఆఫీసర్ చంద్ర శేఖర్, ఎంపిడిఒ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ గోవిందా రెడ్డి పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. రంగసముద్రం సర్పంచు చిత్తా రవిప్రకాష్ రెడ్డి చొరవతో బ్రయాన్స్ ఆసుపత్రి సిబ్బందితో ఉచిత బిపి, షుగర్ పరీక్షలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్టేట్ బోర్డు ఆప్కాస్ చైర్మన్ కళ్యాణ్ చక్రవర్తి, రంగసముద్రం సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, టేకూర్ పేట సర్పంచ్ కల్లూరి రమణారెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్,రాళ్ళపల్లి రవి, దస్తగిరి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **ఖాజీపేట :** ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చి, ఆపర భ గీరధుడిగా నిలిచారని వైసిపి జిల్లా కార్యదర్శి , సచివాలయం కన్వీనర్ జి.నాగిరెడ్డి అన్నారు. శనివారం బి. కొత్తపల్లె గ్రామ సచివాలయంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేయడంతోపాటు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన కొత్త పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరసింహా రావు, వెల్ఫేర్ అ సిస్టెంట్ లక్ష్మీనారాయణ, డిజిటల్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి - వేంపల్లె

క్రీడాలు మానసిక ఉల్లాసానిస్తాయని ఎంపిడిఒ సంపతి దివిజా అన్నారు. శనివారం ఆడుదాం - ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా మండలంలోని కత్తులూరు, నందిపల్లి, వేంపల్లె గ్రామ సచివాలయ పరిధిలో క్రీడాకారులకు క్రీడా సామగ్రిని ఎంపిడిఒ సంపతి దివిజా, ఎంపిపి లక్ష్మి గాయత్రీ, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాల్లో ప్రతి ఒక్కరూ ప్రావీణ్యం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన క్రీడా పోటీలు ముగిశాయన్నారు. మండల స్థాయిలో జరిగే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఈనెల 10 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు మండలు స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలు పట్ల కూడ ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో నందిపల్లె సర్పంచ్ సులోచన, కత్తులూరు సర్పంచ్ పావని, ఎంపిటిసి పంగా కళ్యాణి, ఇఒపిఆర్‌డి మల్లికార్జున రెడ్డి, ఎంఎస్ఒ రవీంద్రనాథ్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, హెచ్ఎం శివ మునెమ్మ, వార్డు మెంబరు బికారి, పద్మా రాజ్ కుమార్, ఎంపిటిసిలు, క్రీడాకారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పోలీస్ వారితోనే జరిమానా విధించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వం ద్విచక్ర వాహనాలు, ఆటోలకు పోలీస్‌తో కాకుండా ఆర్టీవో అధికారులతో అధిక మొత్తంతో పేదల పై జరిమానా వారిని ఆర్థికంగా చితికిపోయేలా చేస్తున్నారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. శనివారం పాత బస్టాండ్‌లోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఆయాంలో ద్విచక్ర వాహనాలకు లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా ఉంటే అప్పటికప్పుడే రూ.100, రూ.200 జరిమానా విధించే వారిని తెలిపారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఆర్‌టిఒ అధికారుల ద్వారా భారీగా చలానా విధిస్తూ ద్విచక్ర వాహన దారులతో చలగాటం ఆడుతుందని విమర్శించారు. టివిఎస్ వాహనానికి రూ.7 వేలు జరిమానా విధిస్తున్నారని వాపోయారు. ద్విచక్ర, ఆటోలకు మానవత్వంతో పోలీస్ తోనే జరిమానా విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి గగ్గుటూరు నజీర్, నాయకులు నాగూర్, గురుషరీఫ్ పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న కరస్పాండెంట్ లిఖితారెడ్డి

చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యత

ప్రజాశక్తి- కడప అర్బన్

తమ కళాశాలలో చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యత ఇస్తున్నామని కరస్పాండెంట్ లిఖితా రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కెఒఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఫైనల్ ఇయర్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థిని వేమ కీర్తన జెఎన్‌టియు యూనివర్సిటీ అనంతపురం ఉమెన్స్ హ్యాండ్ బాల్ టీంకు ఎంపికయ్యారు. ఉమెన్స్ హ్యాండ్ బాల్ టీం త్వరలో కేరళ యూనివర్సిటీ ప్రాంగణంలో నేషనల్ లెవెల్ టోర్నమెంట్ ఆడనున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వేమ కీర్తనను అభినందించారు. తమ కళాశాలలో చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే క్రీడలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి. లావణ్య, ఫిజికల్ డైరెక్టర్ విక్రమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు త్వరలో నేషనల్ టోర్నమెంట్లో ఆడబోయే వేమ కీర్తనకు అభినందనలు తెలియజేశారు.

వైసిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ప్రజాశక్తి -ఖాజీపేట

రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ వైసిపికి ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రావులపల్లెలో నూతనంగా నిర్మించిన సచివాలయ కార్యాలయ భవనం, వాటర్ ప్లాంట్‌ను నియోజకవర్గ సమన్వయ కర్త నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ సలహాదారు ఇ రగం రెడ్డి తిరుపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధితోపాటు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసిపికి తిరిగి పట్టం కట్టాలని, ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. అనంతరం వైఎస్ఆర్ పెన్షన్ కానుక మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్‌పి కో-ఆప్షన్ సభ్యులు అచ్చు కట్ల కరీముల్లా, ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ఎంపిపి అబూబకర్ సిద్దిక్, వైసిపి మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి , పెద్దిరెడ్డి, గ్రామ సర్పంచ్ పైడేలా శివరామి రెడ్డి, దుంపలగట్టు సర్పంచ్ రెడ్యం నాగవేణి, ఎంపిటిసి సభ్యులు కనపర్తి సుబ్బారెడ్డి, వైసిపి కార్యదర్శి జి. నాగిరెడ్డి, కొండారెడ్డి, కొత్త పేట గోపాల్ రెడ్డి, అమరేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

నాసిరకంగా జాతీయ రహదారి పనులు

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్

లోపించిన అధికారుల పర్యవేక్షణ



రాత్రి వేళ వైబ్రేటర్ లేకుండా పనులు చేస్తున్న కార్మికులు



గ్రావెల్‌కు బదులు ఉపయోగిస్తున్న సుద్దమట్టి

ప్రజాశక్తి - కొండాపురం

మండలంలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించింది. పనులు నాసిరకంగా చేపడుతున్నారనే ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఓ రాజకీయ నాయకుడు కావడంతో ఆయన చెప్పిందే వేదం అన్నట్లుగా మారింది. పైగా క్వాలిటీ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కన్పిస్తోంది. జాతీయ రహదారి నిర్మాణానికి హార్డ్ మొరమ్ లేక హార్డ్ గ్రావెల్ ఉపయోగిస్తే ఎక్కువ కాలం రోడ్డు మన్నికగా ఉంటుంది. ఒక లేయర్‌కు 30 సెంటీమీటర్లు ఎత్తు మట్టిని వేసి తగిన నీటిని వేసి 25 సెంటీమీటర్లు వచ్చే వరకు రోలింగ్ చేయాల్సి ఉంటుందని మేధావులు పేర్కొంటున్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ మాత్రం స్థానికంగా లభించే సుద్ధమట్టిని ఉపయోగిస్తున్నారు. మట్టిని ప్రతి లేయర్‌కు 60 సెంటీమీటర్ల ఎత్తుకు నింపడం, కావాల్సిన నీటిని వదలకపోవడం, రోలింగ్ సరిగ్గా చేయక పోవడంతో పనులు నాసిరకంగా చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఇక కాంక్రీట్ పనుల్లో చెప్పలేనంత డొల్లతనం ఉందని, కల్వర్టులు, బ్రిడ్జిలు, డ్రెయినేజీల విషయంలో నిబంధనలు తుంగలో తొక్కి పనులు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కాంక్రీట్ పనుల వద్ద నాసిరకం మెటీరియల్ ఉపయోగిస్తున్నారని, కాంక్రీట్ వేసే సమయంలో కనీసం వైబ్రేటర్లు కూడా ఉపయోగించకుండా చేస్తున్నారని, పనులు వద్ద కనీస అర్హత కల్గిన అధికారులు కూడా ఉండటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి ఏర్పాటు పేరుతో ప్రజాధనాన్ని పెద్దలకు దోచిపెట్టడానికి పనులు చేస్తున్నారనే విమర్శ బలంగా విన్పిస్తోంది.

జాతీయ రహదారి నాసిరకం పనులపై రెసిడెన్షియల్ ఇంజినీరు అధికారి రవికుమార్ ఏమన్నారంటే.. జాతీయ రహదారి నంబర్ 67, కొండాపురం మండలంలో సి.ఆర్. అసోసియేషన్ చేస్తున్న పనుల్లో తమకు కావాల్సిన మేరకు నాణ్యతగా ఉందని, 100 మార్కులకు ప్రశ్నా పత్రమిస్తే 100 రాకపోయినా ఫర్వాలేదు కనీసం 35 మార్కులు వచ్చినా పాస్ చేయొచ్చని ఆయన ఉదహరించారు. కనీస పరిణామాలుంటే చాలని అధికారి పేర్కొన్నారు. పైగా మీరు థర్డ్‌పార్టీ అధికారులతో పరిశీలించుకోవచ్చని చెప్పారు. మరి ఈ రహదారి పనుల్లో 35 మార్కులొచ్చాయా లేక 100 మార్కులు వచ్చాయా అనే విషయం ఆ అధికారి చెప్పలేదు. అంటే థర్డ్‌పార్టీ ద్వారా పరిశీలించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని అధికారి చెప్పకనే చెప్పారు. జాతీయ రహదారి పనుల నాణ్యతపై కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారి ఉన్నత స్థాయి అధికారులు పరిశీలించి, నాణ్యతగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వేతనాల కోసం ఆర్‌టిపిపి ఉద్యోగుల ధర్నా



ఎర్రగుంట్ల : ఆర్‌టిపిపి వద్ద ఆందోళన చేస్తున్న ఉద్యోగులు



దువ్వూరు : డివిజన్ సెక్షన్‌లో ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఆర్‌టిపిపిలో పని చేస్తున్న ఉద్యోగులకు డిసెంబర్ నెల వేతనాలు ఇవ్వకపోవడంతో శనివారం వారు ఆర్‌టిపిపి పవర్ మెయిన్ గేట్ వద్ద ఉద్యోగ సంఘాలతో కలిసి ఉదయం గంట పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ వరుస పండుగలు ఉన్నాయని, మరీ ముఖ్యంగా తెలుగువారి ప్రధాన పండుగ సంక్రాంతి వస్తోందని, వేతనాలు అందకపోవడంతో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తీవ్ర నిరాశలో ఉంటారని చెప్పారు. నాలుగేళ్లుగా ఒకటో తేదీన వేతనాలు అన్నది లేదని ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని అయోమయ పరిస్థితి ఉందన్నారు. యజమాన్యం చిత్త శుద్ధితో ప్రయత్నిస్తే వేతనాలు సకాలంలో ఇవ్వడం పెద్ద సమస్య కాదని చెప్పారు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో వేతనాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఉద్యోగుల పిల్లలు వివిధ ప్రాంతాల్లో ఉన్నత చదవుల నిమిత్తము వెళ్లారని, వారి అవసరాల నిమిత్తం డబ్బులు పంపించాల్సి ఉంటుందని, కానీ ఇక్కడ వేతనాలు ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీ వేతనాలు చెలించేందుకు ప్రథమ ప్రాధాన్యతగా తీసుకోవాలని యాజమాన్యాని కోరారు . సోమవారం నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సుబ్బిరెడ్డి, తులసినాథ్ రెడ్డి , రమణయ్య , వీరా రెడ్డి, వెంకట స్వామి, వెంకట రామిరెడ్డి, వెంకట రమణ, ఖాజా, నరేంద్ర రెడ్డి, రామకృష్ణారెడ్డి, గంగాధర్ , మనోహర్ ,హరి ఓబుల్ రెడ్డి , జగదీష్ రెడ్డి ఉన్నారు. **దువ్వూరు :** విద్యుత్ ఉద్యోగులకు వెంటనే వేతనాలు ఇవ్వాలని యుఇఎయు మైదుకూరు డివిజన్ అధ్యక్షులు రామ్మోహన్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మైదుకూరు డివిజన్ దువ్వూరు సెక్షన్‌లో యాజమాన్యానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తారీఖు వచ్చినా ఇంత వరకూ వేతనాలు ఇవ్వకపోతే ఉద్యోగుల కుటుంబాలు ఎలా బతుకుతాయని ప్రశ్నించారు. కార్మికులు, ఉద్యోగులు బ్యాంకుల్లో తీసు కున్న రుణాలకు కంతులు కట్టాలని, సమయం మించిపోతే అపరాధరుసుం కట్టాల్సి వస్తుందని వాపోయారు. యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బి. నాయబ్ రసూల్ మాట్లాడుతూ యాజమాన్యం వెంటనే కార్మికులకు ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రేట్ జెఎల్ఎంలకు రావాల్సిన అలవెన్సును చెల్లించి వారికి వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు నాగసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తారీఖున ఉద్యోగులు, కార్మికులకు జీతాలు రాకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు నాగమల్లయ్య, సభ్యులు , ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

'అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం'

కాశినాయన : బద్వేలు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తాను అండగా ఉంటూ ప్రజా సేవ చేస్తున్నానని అధిష్టానం ఆదేశిస్తే ఇప్పుడు పోటీలు కూడా సిద్ధంగా ఉన్నానని తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబులాపురం రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో తాను పోటీ చేసి ఓడిపోయినా పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ముందుండి నడిపించానని చెప్పారు. రాస్తారోకోలు, ధర్నాలు చేస్తూ ఎన్నో కేసులు పెట్టించుకుని ప్రజల్లో ఉన్న తనను కాదని, ఇప్పుడు బద్వేలులో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరో కొత్త వ్యక్తి రోషనను అభ్యర్థిగా ప్రకటిస్తూ ప్రజల్లో తిప్పటం బాధకరమైన విషయమని ఆయన అన్నారు. బద్వేల్ టిడిపినాయకులు వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, చంద్రబాబు నాయకత్వం ప్రజలకు అవసరమని చెప్పారు. ఈ తరుణంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఐదేళ్లకు ఒక కొత్త అభ్యర్థిని మారుస్తూ బద్వేలు తెలుగుదేశం పార్టీ ఓటమికి కారణం అవుతున్నారని విమర్శించారు. ఈ విషయం టిడిపి రాష్ట్ర అధిష్టానం గమనించాల్సిన సమయం ఎంతైనా ఆసన్నమైందని చెప్పారు. గతంలో పోటీ చేసి ఓడిపోయిన ఓబులాపురం రాజశేఖర్‌ను అభ్యర్థిగా ప్రకటిస్తే బద్వేలు నియోజకవర్గంలో గెలుపు తథ్యమని దీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి శిరీష, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలిరెడ్డి, కడప జిల్లా అధికార ప్రతినిధి మున్నిరెడ్డి పార్టీ బద్వేలు మాజీ అధ్యక్షులు జయరామ్ రెడ్డి, కలసపాడు టిడిపి నాయకులు ప్రహ్లాద రెడ్డి, పోరుమామిళ్ల, టిడిపి నాయకులు చెరుకూరి రవికుమార్, నర్సాపురం మాజీ సర్పంచ్ కర్నాటి వెంకటసుబ్బారెడ్డి, ఎంపిటిసి వంగల గౌస్య, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

చక్రాయపేట : శాశ్వత నిత్యాన్నదాన పథకానికి వేంపల్లికి చెందిన కీ.శే. నేతి గురుమూర్తి జ్ఞాపకార్థం, ఆయన సతీమణి మునెమ్మ, కుటుంబ సభ్యులు రూ. 50,116 విరాళం అందజేశారు. దర్శనానికి వచ్చిన భక్తుల నుంచి మరో రూ.70 వేలతో కలిపి మొత్తం రూ.1.20 లక్షలు అన్నదానానికి విరాళంగా వచ్చిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి పేర్కొన్నారు. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, వేద ఆశీర్వచనం అందజేశారు.

ఆస్పత్రికి వెళ్లి వృద్ధురాలికి పింఛన్ అందజేత



పింఛను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

ప్రొద్దుటూరు: స్థానిక మున్సిపాల్టీ పరిధిలోని 13వ వార్డు సున్నపుభట్టీ వీధికి చెందిన జైబున్నీసా అనే వృధ్ధురాలు అనారోగ్య కారణంగా కడప రిమ్స్‌లో చికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాష జగనన్న ఫించన్ రూ.3000 శనివారం అందజేశారు. తన తల్లి అనారోగ్యంతో రిమ్స్‌లో చికిత్స తీసుకుంటుఁటోందని ఎలాగోలా ఫించన్ అందజేయాలని ఆమె కుమార్తె షేక్ సల్మా అభ్యర్థించడంతో వెంటనే స్పందించిన కౌన్సిలర్ వాలంటీర్ ద్వారా స్వయంగా ఆసుపత్రికెళ్లి నగదు అందజేశారు. రిమ్స్ సూపర్‌స్పెషాల్టీ ఆసుపత్రి సూపరింటెండెంట్ సురేశ్వర్‌రెడ్డిని కలిసి అవ్వకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న భూపేష్‌రెడ్డి

రాష్ట్రంలో నియంత పాలన : టిడిపి

ప్రజాశక్తి - ముద్దనూరు

జగన్ సాగిస్తున్న నియంత పాలనకు రానున్న ఎన్నికల్లో ప్రజలు స్వస్తి పలకాలని టిడిపి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. మండలంలోని బడుగువారిపల్లెలో శనివారం భూపేష్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. టిడిపి అమలు చేసే మేనిఫెస్టోను వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. జగన్ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. టిడిపి ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని భూపేష్ కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు నడిపి ఓబులేసు, సుబ్బి రెడ్డి, సుబ్బారెడ్డి, బాబ్జి, ఓబులేసు,మహేష్, చిన్న ఓబులేసు, నాగేంద్ర, కార్యకర్తలు, పాల్గొన్నారు. **కడప అర్బన్ :** 6వ డివిజన్ నెహ్రూ నగర్‌లో బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీకి సంబంధించిన కరపత్రాలను టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధరెడ్డి ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి చాలా అవసరమని తెలిపారు. యువతకు ఉద్యో, ఉపాధి కల్పన మహిళలకు అనేక సంక్షేమ పథకాలు, రైతులకు అనేక సదుపాయాలు టిడిపి తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సానప రెడ్డి శివకొండ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాసాపేట శివ, నగర మహిళా ప్రధాన కార్యదర్శి వరద పార్వతి, కిరణ్ యాదవ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

వైసిపి అరాచక పాలనకు స్వస్తి పలకాలి

ప్రజాశక్తి -పులివెందుల రూరల్



మాట్లాడుతున్న విజయ్‌కుమార్‌రెడ్డి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ సైకో పాలన నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కదలి రావాలని కడప జిల్లా పార్లమెంట్ పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి హక్కుల గారి విజయకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవినీతి అరాచక పాలనను తుదముట్టించడం మనందరి బాధ్యత అని 'రా కదిలిరా..' కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరచాలని చెప్పారు. సిఎం జగన్ రాష్ట్ర ప్రజలను ఎలా లూటీ చేశారో వివరించాలని చెప్పారు. కులాల పేరుతో జగన్ రెడ్డి ప్రజలను విడగొట్టి మళ్లీ సీఎం కుర్చీ ఎక్కాలని చూస్తున్నారని పేర్కొన్నారు. అక్కా చెల్లెమ్మల మానప్రాణాలకు ఈ ప్రభుత్వంలో భద్రత లేకుండా పోయిందని వాపోయారు. ఈ నెల 29 వరకు మొత్తం 22 పార్లమెంట్ స్థానాల్లో చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహించనున్నారని తెలిపారు.



శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

బ్రేయాన్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

మదర్ థెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రయాన్స్ హాస్పిటల్ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , సమస్త మేనేజింగ్ ట్రస్ట్ గిరి ప్రణీత్ రెడ్డి ఉచిత షుగర్ పరీక్షల క్యాంపును ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షుగర్ ఎంత అనే విషయాన్ని తెలుసుకోవడానికి షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఇకపై పలు గ్రామాలలో తమ హాస్పిటల్ తరపున షుగర్ పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. శిబిరంలో 218 మందికి పరీక్షలు చేసి వారికి జాగ్రత్తలు, సూచనలు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి కల్వకూరి రమణ, గ్రామీణ బ్యాంక్ అధ్యక్షులు వెంగళరెడ్డి, వైస్ ఎంపిపి రాజశేఖర్, జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, సంస్థ సభ్యులు బాష, ప్రశాంత్, శ్రీను పాల్గొన్నారు.

నెమళ్లకు పంచనామా

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక అటవీశాఖ కార్యాలయం ఆవరణలో శనివారం ఎఫ్ఆర్ఒ అశోక్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వేల్పుచెర్ల పశు వైద్యాధికారి హిమబిందు మృతి చెందిన నెమళ్లకు పంచనామా నిర్వహించారు. ఎఫ్ఆర్ఒ మాట్లాడుతూ మండలం లోని చిన్నదుద్యాల గ్రామ సమీపంలోని గాలేరు -నగరి కాలువ వద్ద శుక్రవారం మూడు నెమళ్లు మృతి చెందినట్లు చెప్పారు. రెండు ఆడ ఒక మగ నెమళ్లు మృతి చెందాయని ఆయన తెలిపారు. రైతులు పంటపై చల్లుకున్న పురుగుల మందు ఆకులు,పురుగులు తిని మృతి చెంది ఉంటాయని పశు వైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్‌బిఒ రత్నరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న విష్ణుప్రీతంరెడ్డి

పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

ప్రజాశక్తి - కడప

కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో శనివారం 42, 26 డివిజన్లకు పలువురు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విష్ణు ప్రీతం రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 42వ డివిజన్ ఇన్‌ఛార్జిగా ఎస్. మహమ్మద్ సాదిక్‌కు బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రం అందజేశారు. పి. గోపిని సిటీ ప్రెసిడెంట్, మెడికల్ అసోసియేషన్ విభాగం నుంచి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విష్ణు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో పని చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నరసింహులు, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, సిటీ మహిళ అధ్యక్షురాలు లావణ్య, లోకేశ్వరి, సులోచన, వెంకటసుబ్బమ్మ సంతోషమ్మ షేక్ మిన్హాస్, రహీం, వాసిం, శ్రావణ్, రఫీ, ఖాజా, జునైడ్ రవి, సుశాంత్, భాషా ,జాబి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఇఒపిఆర్‌డి మల్లికార్జున రెడ్డి కోరారు. శనివారం మండలంలోని అలిరెడ్డిపల్లెలో సర్పంచ్ శివ శంకర్ అధ్యక్షతన సామాజిక న్యాయ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాల ద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణా రావు, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై అవగాహన

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ 3వ రోజు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు రవీంద్ర నగర్ ప్రాంతంలో ఓటరు నమోదుపై ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు ఓటరు నమోదుకు సంబంధించి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జమాల్ వల్లి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర బాబు, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, బి ఎల్ ఓ ప్రసాద్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అరుణ కుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు గోవిందరెడ్డి,షకీల బేగం పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం విద్యార్థులు ఇంటింటికి వెళ్లి ఓటు నమోదుకు సంబంధించిన సర్వే నిర్వహించారు.

హాకీ పోటీలో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి- పులివెందుల రూరల్



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సపల్ జాకీర్

పట్టణంలోని శ్రీవిద్యాధరి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి శాంకరి మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ నగరంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతరాష్ట్రీయ అండర్ -14 హాకీ పోటీలో ప్రతిభ కనబరిచింది. ఆమె జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యాధరి పాఠశాల ప్రిన్సిపల్ జాకీర్ హుస్సేన్ అభినందించారు. విద్యార్థి తండ్రి రవికాంత్ హోమ్‌గార్డుగా పనిచేస్తున్నారు. తల్లి ఛాయా గృహిణి. ఈ విజయం పట్ల స్కూల్ సిఇఒ డి. భానుప్రకాశ్, కరెస్పాండెంట్ పి. నాగరాజు, ఉపాధ్యాయ బృందం కృషి ఉందని ఆయన చెప్పారు.

ప్రభుత్వాలపై పోరాటాలకు సమాయత్తం

ఎర్రగుంట్ల : ఎన్నికల ముందు పాలక ప్రభుత్వాలు వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నమ్మబలికి అందలమెక్కగానే ఇచ్చిన వాగ్ధానాలకు తిలోదకాలిచ్చి రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డులో ఏ పి రైతు సంఘం 19వ జిల్లా మహాసభలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. మాట్లాడుతూ ప్రతి ఏటా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలి ధరలు అమాంతం పెరిగి వ్యవసాయంపై పెట్టే ఖర్చులు రెట్టింపు అవ్వడంతో రైతులు అధిక వడ్డీలకు అప్పుచేసి వేసిన పంటలు అతివృష్టి, అనావృష్టితో నష్టపోతున్నారన్నారు. రైతులకు ఇచ్చే వ్యవసాయ విద్యుత్‌ను దూరం చేసేందుకు స్మార్ట్ మీటర్లు బిగిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పోటిరెడ్డి భాస్కర్, టి మనోహర్ రెడ్డి, మహిళా సమాఖ్య బసిరున్నీసా పాల్గొన్నారు.